

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 08 జూలై 2026 పేజీలు : 04


## విజయవాడలో రాష్ట్రస్థాయి హస్తకళల మహోత్సవం

- పాల్గొన్న మంత్రి సవితమ్మతో పాటు గోరంట్ల వాసి రాష్ట్ర హస్తకళ డైరెక్టర్ పొగాకు సోమశేఖర్
- పవన్ కళ్యాణ్, సవితమ్మ, సోమశేఖర్ చేతుల మీదుగా... హస్తకళ ఉత్పత్తుల ఆవిష్కరణ



అష్టకళ ఉత్పత్తుల పంపిణీలో పవన్ తో పాటు సోమశేఖర్.

**గోరంట్ల జులై 7 ప్రభాతవార్త**

విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాభవన్ లో మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ హస్తకళ ఎక్స్ పో 2026 కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో కలిసి రాష్ట్ర చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవితమ్మ, హస్తకళల స్టేట్ డైరెక్టర్ గోరంట్ల మండల వాసి పొగాకు సోమశేఖర్ ఎక్స్ పో లో పాలు పంచుకున్నారు. విజయవాడలోని అంబేద్కర్ కళాభవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన హస్త కళలు, చేనేత స్టాళ్లను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి సవిత ,రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ పొగాకుల సోమశేఖర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి సవితమ్మ, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్



పొగకు సోమశేఖర్ చేతుల మీదుగా చేతివృత్తుల ఉత్పత్తులను ఆవిష్కరించారు.

## హిందూపురంలో కీచకోపాధ్యాయుడు



- ❖ మూడో తరగతి విద్యార్థినిపై వికృత చేష్టలు
- ❖ ఆదర్శ పాఠశాలలో అధర్మం
- ❖ ఎంఈఓ విచారణలో బట్టబయలు

**హిందూపురం జులై 7 ప్రభాతవార్త**

మరో రెండు మూడేళ్లలో పదవీ విరమణ చేయనున్న ఆ ప్రధానోపాధ్యాయుడు కామ పిశాచిలా మారి మనుమరాలు వయసున్న మూడవ తరగతి విద్యార్థినిపై వికృత చేష్టలకు పాల్పడిన ఉదంతం హిందూపురం లో తీవ్ర కలకలం రేపింది. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో అదే ప్రాంతం పేద చేనేత కార్మికుడి కుటుంబానికి చెందిన బాలిక మూడవ తరగతి చదువు తోంది. కొద్దిరోజులుగా ప్రధానోపాధ్యాయుడు ఎవరూ లేని సమయాన్ని చూసుకొని తన కార్యాలయం గదిలోకి ఆ బాలికను తీసుకెళ్లి పైన కూర్చోబెట్టుకొని కామ వాంఛతో శరీరంపై చేతులు వేసి వికృతంగా ప్రవర్తించి నట్టు తెలిసింది. చివరికి ఇది భరించలేని ఆ చిన్నారి ఈనెల 4న తన తల్లిదండ్రులకు చెబుతూ విలపించింది. దిగ్భ్రాంతి గురైన వారు వెంటనే శనివారం పాఠశాలకు వెళ్లి క్లాస్ టీచర్ కు ఫిర్యాదు చేశారు. ప్రధానోపాధ్యాయుడు వద్దకు వెళ్లి అతడి కీచక చేష్టలపై బాలిక తండ్రి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఈ విషయంపై విద్యాశాఖ అధికారులకు సమాచారం రావడంతో మంగళవారం ఆ పాఠశాలకు వెళ్లి ఎం ఈ ఓ ప్రకాష్ విచారణ చేపట్టారు. పాఠశాలకు వెళ్లేందుకు భయపడి ఇంట్లో ఉన్న ఆ చిన్నారి వద్దకు మహిళా ఉపాధ్యాయురాళ్లు వెళ్లి జరిగిన సంఘటనలపై విచారణ చేశారు. అతడి ఆకృత్యాలపై చిన్నారి పూర్తిగా వివరించింది. కాగా బాలిక తల్లిదండ్రులతో పాఠశాలలో ఎంఈఓ ప్రకాష్ విచారణ నిర్వహించారు. కొద్దిరోజులుగా తమ కుమార్తె పై ప్రధానోపాధ్యాయుడు చేసిన వికృత చేష్టలను బయట పెట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవరాజు పై బాధితురాలు, తల్లితండ్రులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నివేదిక తయారు చేసి జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్పకు నివేదిక పంపుతున్నట్లు ప్రభాతవార్త ప్రతినిధికి ఎంఈఓ తెలిపారు. ఇదిలా ఉండగా గత ఏడాది కూడా కొందరు విద్యార్థినులపై ఇతను లైంగిక చేష్టలకు పాల్పడి పైశాచిక ఆనందం పొందుతున్నట్లు బయటకు రాగా స్థానిక ప్రజాప్రతినిధులు పిలిపించి దండించినట్లు తెలిసింది. పాఠశాలకే కాకుండా ముదిరెడ్డిపల్లికి చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తించవద్దని హెచ్చరించినప్పటికీ అతడు తీరు మారలేదు. ఈ క్రమంలో పలువురు విద్యార్థినిల పై మళ్ళీ ఆకృత్యాలకు పాల్పడినట్టు తెలిసింది. పవిత్రమైన గురు వృత్తికి చెడ్డ పేరు తెచ్చిన ఇతడిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేసిన వారు

## రెండు రోజుల్లో బిఎల్ఓకి అందచేయాలి

**విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్**

**అనంతపురం కలెక్టరేట్ జులై 7 ప్రభాతవార్త**

ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేసిన వారు రెండు రోజుల్లో బిఎల్ఓ కి అందచేయాలనీ, ఈ నెల 14వ తేదీ సర్ సర్వే చివరి తేదీ అని ప్రజలు గుర్తెరగాలి అని, బిఎల్ఓ ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వకపోతే డ్రాఫ్ట్ ఎలెక్టోరల్ రోల్ ఓటరు జాబితాలో వారి వివరాలు నమోదు కావనీ, 2002 సమాచారం అందుబాటులో లేకపోయినా ఓటర్లు తమకు అందుబాటులో ఉన్న సమాచారంతో ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి తిరిగి ఇవ్వాలనీ,ఓటర్ ఎన్యుమరేషన్ ఫారాలను వెనక్కి ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ప్రెస్ మీట్ నందు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) 2026 కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని ప్రతి ఒక్క ఓటరు ఓటర్ ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి తిరిగి బిఎల్ఓ కి ఇవ్వాలని, తాము ఈ ఎఫ్ ఫారం తీసుకున్న రెండు రోజుల లోపు ఇవ్వాలని, ఈనెల 14వ తేదీ చివరి తేదీ అని గమనించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా సుమారుగా 20,38,523 లక్షల ఓటర్లు ఉన్నారని, ఇందులో ఇప్పటికి జిల్లాలో 60 శాతం ఓట్లు డిజిటలైజేషన్ చేశామన్నారు. సుమారు 12,33,761 మంది వివరాలను నేటి సాయంత్రం 4గంటల వరకు డిజిటలైజేషన్ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క ఓటరు తమ వంతు బాధ్యతగా ఓటర్ ఎన్యుమరేషన్ ఫామ్ తిరిగి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# చరిత్రకు సజీవ సాక్ష్యం రత్నగిరి



కోట లోపలికి ప్రవేశించే ప్రధాన ద్వారం

- ❖ వందల ఏళ్ల క్రితం నిర్మించిన కట్టడాలు
- ❖ నేటికీ సజీవ సాక్ష్యం
- ❖ నేటికీ చెక్కుచెదరని 7వాకిళ్ళ అరసర బావి కట్టడాలు
- ❖ పాళ్లేగాళ్ల పోరాటంలో ఖడ్గ విద్యలోనూ మంచి నేర్పన చరిత్ర
- ❖ నేటికీ జైన దేవాలయాలు పర్యాటకులను ఆకర్షించే మంటపాలు
- ❖ నేడు రాళ్లసీమగా మారిన గత వైభవాన్ని ఏమాత్రం కోల్పోని రత్నగిరి



కొండపై భాగంలో సున్నపు గారలతో నిర్మించిన ప్రహరీ

రొళ్ల జూలై6 ప్రభాత వార్త:

***ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కువగా కోటలు, బావులు,దేవాలయాలు,పురాతన జైన దేవాలయాలు, రాజ భవనాలు,లెక్కలు లేనంత సంఖ్యలో ఏక శిలా కొండ కలిగిన పర్యాటక ప్రాంతం రత్నగిరి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతూ అభివృద్ధి చేయాల్సిందిగా రొళ్ల మండల ప్రజల కోరిక. రత్నగిరి చరిత్ర వైభవం గురించి "వార్త" ప్రతినిధి స్థానిక గ్రామస్తుల నుండి సేకరించిన వివరాల మేరకు..***

రత్నగిరి సంస్థానం కర్ణాటక రాజధాని బెంగుళూర్ కు సుమారు 120 కిలోమీటర్ల దూరంలో ఉంది.ఈ సంస్థానంను రాజా వంశస్థులు పరిపాలించి నట్లు చరిత్ర చెబుతోంది. ఇక్కడ చాలా పురాతన కట్టడాలు కోటలు, బావులు, దేవాలయాలు, రాజుల నివాస భవనాలు, రాజ వంశస్థుల సమాధులు, ఉన్నా యి. ఇప్పుడు వీటి రక్షణ బధ్యత ఎవరూ తీసుకోవడం లేదు.కర్ణాటక,ఆంధ్ర రాష్ట్రాల నుంచి వందలాది పర్యటకులు వస్తున్న ఈ రత్నగిరి పర్యాటక ప్రదేశంను పట్టించకొనే వారే లేరు.

మన రత్నగిరిని ప్రభుత్వం పర్యాటక స్థలంగా గుర్తించి పురాతన కట్టడాలకు రక్షణ కల్పించాలనీ స్థాని కులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పర్యటకులకు ఇబ్బంది కలుగకుండా కొండపై కి ఎక్కడానికి అనువుగా రోడ్ల మరమ్మతులు చేపించి రత్నగిరి బెంగళూరుకి దగ్గర గా ఉన్నందున ప్రభుత్వం చొరవ తీసుకుని అభివృద్ధి చేసినట్లయితే ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే మంచి పర్యాటక కేంద్రంగా రత్నగిరికి గుర్తింపు వస్తుందంటు న్నారు. రత్నాలను రాశులుగా పోసి అమ్మిన రాయలసీమ.. నేడు రాళ్ల సీమగా మారినా గత వైభవాన్ని ఏమాత్రం కోల్పో లేదు. రాజులు నేలకొరిగినా.. పాలెగాళ్ల పతన మైనా అలనాటి కట్టడాలు మాత్రం ఇప్పటికీ చెక్కుచెదరలేదు. ఓవైపు నిర్మాణ పనులు జరుగుతుండగానే మరోవైపు కూలి పోతున్న నేటి రోజు ల్లో వందల ఏళ్లక్రితం నిర్మించిన కట్టడాలు నేటికీ సజీవసాక్ష్యాలుగా నిలుస్తుం డడం అప్పటి పనిత నానికి నిదర్శ నం. రత్నాలతో విరాజిల్లిన అల నాటి రత్నగిరి ప్రాంతం 13వ శతాబ్ధంలో పెనుకొండ రాజుల ఆధీనం శిరా సంస్థానంగా ఉండే ది. పాలె గాళ్ల సామంతరాజులుగా ఈ రత్నగిరిని పరిపాలిం చినట్లు ఇక్కడ చారిత్రక ఆధారాలు ఉన్న ట్లు స్థానికులు చెబుతున్నారు. పాలెగాళ్లు గెరిల్లా పోరాటాల్లో, ఖడ్గ విద్య లోను మంచి నేర్పరులని చరిత్ర చెబుతుంది.వీరి పాలన లోనే రత్నగిరి కోట ప్రసిద్ధి చెందింది. పాలెగాళ్ల పతనం అనంతరం రత్నగిరి ప్రాంతాన్ని విజయనగర రాజులు తమ సామ్రాజ్యంలో కలుపుకొన్నారు.ఈప్రాంతాన్ని పాలించిన రాజులు అనేక దేవాలయాలు,కోటలు, ప్రహరీలు నిర్మించారు.రెండు కొండల మధ్య వున్న రత్నగిరి గ్రామానికి 4ద్వారాలు,అందమై నపుష్కరిణి, కొండపైకి ఎక్కడానికి 7ద్వారాలు నెలకొల్పారు.ఎత్తయిన కొండ ఎక్కడానికి కొండనే మెట్లుగా అందంగా చెక్కి మలచడం పనితనానికి తార్కాణం. మైసూరు రాజు టిప్పుసుల్తాన్ రత్నగిరి కోటపై దండయాత్ర చేయడంతో ఈ కోట పూర్వవైభవం కోల్పోయింది. అనంతరం ఈప్రాంతాన్ని జైనులు పాలించారు.వారి పాలనలో రత్నగిరిలో జైన దేవాలయం నిర్మించారు.ఇది ఇప్పటికీ ఈ జైన దేవాలయాలు పర్యటకులను ఆకర్షించే విధంగా ఉన్నాయి.రత్నగిరి సంస్థానంలో,శ్రీ కొల్లాపురి మహాలక్ష్మి దేవస్థానం,శ్రీ సుబ్రమణ్య స్వామి దేవస్థానం, బసవేశ్వర స్వామి దేవస్థానం,రంగప్ప దేవస్థానం,జైన దేవస్థానం, నవగ్రహ దేవస్థానం,ఆంజనేయ స్వామి దేవస్థానం మొదలైన ఎన్నో దేవాలయాలు ఆనాటి రాజులు కట్టించారు.రత్నగిరి లో రాజులు నిర్మించిన చాలా బావులు ఉన్నాయి.వీటిలో హారసన బావి చాలా ముఖ్యమైనది.ఇది ఇప్పటికీ కొంచెం కూడా పాడుకాలేదు. అంటే అప్పటి పని నైపుణ్యం ఎలాంటిదో అందరికీ అర్థం అవుతుంది.అలాగే రత్నగిరిని పాలించిన రాజు గారి సమాధి కూడా చాలా విశేషవిశేషమైనది.ఇక్కడి ప్రజలు కొల్లాపురి మహాలక్ష్మిని ఆరాధ్యదైవంగా కొలుస్తారు. ఏటా చైత్రమాసంలో వచ్చే సోమవారం నుంచి వారం రోజుల పాటు అత్యంత వైభవంగా కొల్లాపురి మహాలక్ష్మి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.ఈ ఉత్సవాన్ని చూసేందుకు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకొంటారు. గ్రామ సమీపంలో గంగమ్మ బావి ఉంది. ఈ బావిలో గంగపూజ చేస్తే సంతానంలేని మహిళలకు సంతానం,దీర్ఘకాలిక వ్యాధులున్నవారికి అవి నయమవుతాయనే నమ్మకం స్థానికుల్లో ఉంది.ఈబ్రహ్మోత్సవాల్లో ఎద్దుల జాతర జరుగుతుంది. కర్ణాటక,ఆంధ్ర రాష్ట్రాల నుంచి రైతులు ఈ జాతరకు వచ్చి పశు వులను కొనుగోలు చేయడం విశేషం.వారం రోజుల ఈజాతరలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించడంజరుగుతుంది. రత్నగిరిలో మొహారం పండుగను ప్రతి సంవత్సరం హిందూ,ముస్లింలు అందరూ అన్నదమ్ములుగా కలిసి చాలా ఘనంగా జరుపుకొంటారు.ఈ పండుగను చూడడానికి కర్ణాటక ఆంధ్ర,తదితర రాష్ట్రాల నుండి వేలాదిమంది రావడం జరుగుతుంది. ఇంత ప్రసిద్ధిగాంచిన రత్నగిరిని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు స్పందించి రత్నగిరిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికులు చెబుతున్నారు.



నేటికీ చెక్కచెదరని అరసర బావి కట్టడాలు



కొండను ఎక్కేందుకు బండపై చెక్కిన మెట్లు

పెద్ద ఆసుపత్రే కానీ

## వైద్య సేవలు పరిమితమే..?

- రోగులు కొండంత.. సిబ్బంది రవ్వంత
- సమన్వయ లోపం
- వైద్యుల ఇద్దరి మధ్య ముష్టియుద్ధం చర్చానీయాంశం
- ఇది పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రం దుస్థితి

**పామిడి, జులై 07 ప్రభాతవార్త**

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్న చందంగా తయారైంది పామిడి ప్రజల దుస్థితి. ఇక్కడ పెద్ద ఆసుపత్రి ఉన్నా ఉపయోగం లేకుండా పోయింది. 24 గంటలూ వైద్యసేవలు అంటూ 2023 సెప్టెంబర్లో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఎంతో ఆర్భాటంగా ప్రారంభమైనప్పటికీ ఆచరణ మాత్రం శూన్యం. ఇంత పెద్ద ఆసుపత్రిలో అన్ని విభాగాలకు వైద్యులు లేనప్పటికీ ఉన్నటువంటి వైద్యులు ఎదో.. వచ్చాం.. వేళ్ళాం.. అన్నట్లుగా వ్యవహరిస్తుండటం ఫలితంగా రోగులకు వైద్యసేవలు దూరం అవుతాయా.. అని వైద్యసేవలు పొందటానికి వస్తున్న రోగులు చర్చించుకుంటుండటం గమనార్హం. వైద్యులు కనీసం రోగుల చేయి పట్టుకోకుండా మెడలో వేసుకున్న స్టెత్స్కోప్తో పరిశీలించకుండా దూరంగా నిలుచోబెట్టే మందులు రాస్తుండటమే అందకు నిదర్శనం. వైద్యుల వద్ద రోగులు కూర్చోవటానికి అవకాశమే లేదు ఎందుకంటే అక్కడ కుర్చీ ఉండదు వైద్యులే కూర్చోవాలి రోగి మాత్రం ఆమడ దూరంలో ఉండాల్సిందే రోగి తన జబ్బు గురించి చెబుతున్నప్పటికీ వైద్యులు ఏ మాత్రం పట్టించుకోకుండా వారిపైనే కసురుకుంటూ మందులను రాస్తుండటం మధ్యలో ఫోన్ మాట్లాడుకుంటూ రోగులు వేచిన్నప్పటికీ బయటకు వెళ్తుండటం ఇక మద్యాహ్నం 2 గంటలు దాటకుండానే విధుల మద్యలోనే తమ తమ గమ్యస్థానాలకు వెళ్తుండటం పరిపాటిగా మారిపోతుంది. 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంకు సి.ఏ.యస్ జనరల్ సర్జన్, సి.ఏ.యస్ జనరల్ మెడిషిన్, సి.ఏ.యస్ గైనకాలజిస్ట్, సి.ఏ.యస్ పీడియాట్రిషియన్, సి.ఏ.యస్ అనస్థీషియ, సి.ఏ.యస్ జనరల్ వైద్యులు ఇద్దరు, డెంటల్ సర్జన్, హెడ్ నర్స్ ఒకరు, స్టాఫ్ నర్స్ ఆరుగురు, రేడియోగ్రాఫర్, గ్రేడ్-1 ఫార్మాసిస్ట్, గ్రేడ్-2 ఫార్మాసిస్ట్, థియేటర్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్స్ ఇద్దరు, ఫోస్ట్మార్టం అసిస్టెంట్, డి.ఎఫ్.ఓ, జనరల్ డ్యూటీ అసిస్టెంట్స్ ఆరుగురు, ఆఫీస్ సభార్డినేట్ విధులు నిర్వర్తించాల్సి ఉండగా సిఏయస్ గైనకాలజీస్టు, సిఏయస్ పీడియాట్రీసియన్, డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్టాఫ్నర్స్ ఒకటి, గ్రేడ్-1 ఫార్మసిస్టు ఒకటి, ల్యాబ్ టెక్నీషియన్ ఒకటి, జూనియర్ అసిస్టెంట్, డిఈఓ ఒకటి చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మెడికల్ ఆఫీసర్గా వ్యవహరిస్తున్న వైద్యులు డాక్టర్ శివకార్తీక్రెడ్డి పదోన్నతి పొంది బదిలీపై వెళ్ళి తిరిగి డిప్యుటేషన్పై ఇక్కడే విధులు నిర్వహిస్తుండటంతో మరో వైద్యుడు మెడికల్ ఆఫీసర్గా కొనసాగుతున్నప్పటికీ బోర్డులో మాత్రం మెడికల్ ఆఫీసర్గా డాక్టర్ శివకార్తీక్రెడ్డి పేరును తొలగించకపోవటం సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రస్తుత మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్యానికి నిలువటద్దంగా దర్శనమిస్తోంది. రోగులు కొండంతా.. సిబ్బంది రవ్వంత.. అన్న చందంగా రోగులు కుప్పలు తెప్పలుగా వస్తున్నప్పటికీ వైద్యుల కొరత వేధిస్తుండటం ఉన్నటువంటి వైద్యుల మధ్య సమన్వయ లోపం ఇటీవల ఇద్దరి వైద్యుల మధ్య ముష్టియుద్ధం వారి పాలిట శాపంగా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణానికి సమీపంలో జాతీయరహదారి ఉండటం కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతుండటంతో అనేక మంది వైద్యసేవల కోసం వస్తే వారికి సేవలు అందించలేని పరిస్థితి ఇక్కడ సిబ్బందిలో నెలకొంది. గాయాలకు మందు రాయటం మినహా వారికి ఎటువంటి చికిత్సలు అందించలేని పరిస్థితి దీంతో రోడ్డు ప్రమాద బాదితులను సామాజిక ఆరోగ్య కేంద్రంకు తీసుకొచ్చినప్పటికీ అరగంటలోపే తిరిగి జిల్లా కేంద్రానికి తరలిస్తుండటానికి ఎముకల (ఆర్థోపెడిక్) వైద్యుడు లేకపోవటమే ఫలితంగా క్షతగాత్రులు ఈ ఆసుపత్రికి వస్తే కేవలం గాయాలకు మందు రాయటం మినహా ఇతర వైద్యసేవలు అందించకుండానే జిల్లా కేంద్రానికి తరలిస్తుండటంతో అక్కడికి వెళ్ళేలోపు మృత్యువాత పడ్డ సంఘటనలు ఇక్కడ కో-కొల్లలు.





### కాంట్రాక్టు ఉద్యోగుల హాల్చల్

ఇటీవల కాలంలో పలువురి సిఫారసు మేరకు కాంట్రాక్టు ఉద్యోగులను విధుల్లోకి తీసుకున్న విషయం అందరికి తెలిసిందే. అయితే మమ్మల్ని ఏ విధుల కోసం తీసుకున్నారో మాకు సంబందం లేదంటూ కాంట్రాక్టు ఉద్యోగులు వారికి నచ్చిన విధులను నిర్వర్తిస్తూ హాల్ చల్ చేస్తుండటం పలు విమర్శలకు తావిస్తోంది. కాంట్రాక్టు ఉద్యోగులుగా ఎంతమందిని తీసుకున్నారో.. వారిని ఏ విధులకు తీసుకన్నారన్నది అంతుపట్టని విధంగా తయారైంది. వైద్యులు విదులకు సమయ పాలన పాటిస్తున్నారా.. రోగులకు సక్రమంగా వైద్యసేవలు అందుతున్నాయా.. కాంట్రాక్టు ఉద్యోగులు ఎంతమంది.. వారి విధులు ఏమిటి.. అడ్మీషన్లో ఉన్నటువంటి రోగులకు నాణ్యమైన బోజన సదుపాయం కల్పిస్తున్నారా.. అభివృద్ది పనులు జరుగుతున్నాయా.. అవి ఏయే స్థాయిలో ఉన్నాయంటూ పర్యవేక్షించే నాథుడు కరువవ్వటంతో వైద్యులు మొదలుకుని హెడ్నర్స్, స్టాఫ్ నర్సులు, ఇతరత్ర విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులందరూ ఆడింది ఆట పాడింది పాట అన్న చందంగా వ్యవహరిస్తున్నారన్నది పలువురి వాధన.

### అభివృద్ధి కమిటీ సభ్యులు ఎక్కడ..?

సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మెన్గా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అద్యక్షతన ఎంతో ఆర్భాటంగా పదవీ బాద్యతలు చేపట్టిన అభివృద్ధి కమిటీ సభ్యులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతకాలం ఉదయం సాయంత్రం పోటాపోటీగా పర్యవేక్షించే అభివృద్ధి కమిటీ సభ్యులు కానీ ప్రస్తుతం వారి జాడ లేకుండా పోయింది. ఒక సభ్యుడు దాతల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ ప్రస్తుతం ఆయన కూడా మౌనం దాల్చటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైంది. ఇప్పటికైనా పరిమిత వైద్యసేవలకే పరిమితమై సమస్యల నడుమ కొట్టు మిట్టాడుతున సామాజిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన వైద్యులను నియమించి వారంతా విధులకు సమసయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులను నిర్వర్తించేలా చర్యలు చేపడుతూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సంబందిత అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనావుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంలో వ్యవసాయ రంగం నిర్వీర్యం

- రైతాంగానికి న్యాయం చేయకుంటే ఉద్యమిస్తాం: వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

**అనంతపురం సిటీ, జులై 7 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయం రంగం నిర్వీర్యం అయిపోయిందని రైతాంగాన్ని ఆదుకోవడంలో కూటమి నేతలు వైఫల్యం చెందారని వైసిపి జిల్లా అద్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో వ్యవసాయానికి పెద్ద పీట వేస్తామని, రైతులను ఆదుకుంటామని హామీలు ఇచ్చిన కూటమి నేతలు అధికారంలోకి రాగానే రైతులను, వ్యసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండి పడ్డారు. వైసిపి హయాంలో రైతాంగ సంక్షేమానికి పెద్ద పీట వేస్తే నేటి కూటమి ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారని మండి పడ్డారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో అతి వృష్టి, అనావృష్టి వల్ల రైతులు పంటలు నష్టపోతే ఇన్పుట్ సబ్సిడి, ఇన్సు రెన్స్ అందించడంలో వైఫల్యం చెందారని ఆయన మండి పడ్డారు. వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వమే ఉచిత పంటల భీమా అమలు చేస్తే నేడు కూటమి ప్రభుత్వం ఆ పథకానికి మంగళం పాడిందని విమర్శించారు. రెండేళ్లకూటమి పాలనలో ఉద్యాన పంటలకు రూ.120 కోట్ల ఇన్పుట్ సబ్సిడి పెండింగ్లో ఉంచారని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా ఇప్పటి వరకు లక్షల 38 వేలు ఎకరాలు మాత్రమే పంటలు సాగు అయ్యాయన్నారు. అదే విధంగా యూరియా ధరలు పెరగడం వల్ల చిన్న, సన్నకారు రైతులపై భారం పెరుగుతోందని పేర్కొన్నారు. అదే విధంగా తుంగభద్ర జలాల ఆధారంగా రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో నాట్లు వేసుకున్న రైతుల పరిస్థితి అయోమయంగా ఉందని, ఇలాంటి కష్ట కాలంలో ప్రజా ప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారే తప్పా, రైతులను ఆదుకోవడంలో చొరవ చూపడం లేదని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు గొంతెత్తు తున్నాయి, పత్రికల్లో రైతాంగ సమస్యలపై ఘోషిస్తున్నా కూటమి ప్రజా ప్రతినిధులకు చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. జిల్లాలో వ్యవసాయ రంగంపై ఆధారపడి అప్పులపాలై దాదాపు 120 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా వారికి ప్రభుత్వ సాయం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు, 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపిలు ఉన్నా వ్యవసాయానికి జిల్లాను హబ్ చేస్తామన్న మాటలు మాత్రం రావడం లేదన్నారు. జిల్లాలో ప్రజా ప్రతినిధులు వారి వ్యక్తిగత ఆదాయం వారి స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారే తప్పా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదని ఆయన మండి పడ్డారు. ప్రభుత్వం, పాలకులు స్పందించకుంటే వ్యవసాయ రంగ సమస్యలపై రైతాంగం పక్షాన వైసిపి పోరాడుతుందని ఆయన హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం.ఎం.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

## నగరపాలక సంస్థ ఎం.హెచ్.ఓ.గా డాక్టర్ కె.రాజారవీంద్రనాథ్ చౌదరి

- బాధ్యతల స్వీకరణ

**అనంతపురం,జూలై 7 ప్రభాతవార్త**

నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి(ఎం.హెచ్.ఓ.)గా డాక్టర్ కె.రాజారవీంద్రనాథ్ చౌదరి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నార్పల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్గా విధులు నిర్వహించేవారు. ఎట్టకేలకు నాలుగేళ్ల తర్వాత రెగ్యులర్ ఆరోగ్య అధికారి రావడం పట్ల ప్రజలు హర్షిస్తున్నారు.



# చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణకు ఏఎస్పికు ఆహ్వానం



ఎ,ఎస్పీని ఆహ్వానిస్తున్న ఆదర్శ్ తదితరులు

హిందూపురం టౌన్ జూలై 07 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని మేలాపురం కూడలి సమీపంలో నూతనంగా నిర్మించిన చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈనెల 17న జరిగినది. ఈ కార్యక్రమానికి రావాలని అదనపు ఎస్పీ మహేష్ను మంగళవారం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఆదర్శ కుమార్, తదితరులు కలిసి ఆహ్వానించారు. అదేవిధంగా సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, జనార్ధన్ లను కూడా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేష్ మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషించేదగ్గ విషయమని నిర్వాహకులను అభినందించారు.

# నేడు వినాయక మండప నిర్వాహకులతో ఏఎస్పి సమావేశం



ఎఎస్పీ కే.వి. మహేష్

హిందూపురం టౌన్ జూలై 07 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి వినాయక మండపాల నిర్వాహకులతో బుధవారం అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్ సమావేశం కానున్నారు. పట్టణంలోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న అనంత పద్మనాభ స్వామి ఆలయంలో వినాయక మండపాల నిర్వాహకులతో డిఎస్పి సమావేశం ఉంటుందని ఈ మేరకు నిర్వాహకులు అంతా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించారు. రాబోయే వినాయక చవితి వేడుకలకు సంబంధించి పోలీసు శాఖ నుండి మండపాల నిర్వాహకులకు అడిషనల్ ఎస్పీ మహేష్ సూచనలు సలహాలు ఇవ్వనున్నారు.

# విత్తన కందులు పంపిణీ కార్యక్రమం



కంది విత్తనాలు పంపిణీ చేస్తున్నదృశ్యం

బెలుగుప్ప జూలై 7ప్రభాత వార్త

ఈరోజు బెలుగుప్ప మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు 100 సబ్సిడీపై కందులను బెలుగుప్ప గ్రామ రైతులకు అందజేయడం జరిగినది. 100 సబ్సిడీపై వచ్చిన విత్తనాలను బెలుగుప్ప గ్రామంలోని రైతులకు ఒక్కొక్కరికి నాలుగు కేజీలు చొప్పున ఇవ్వడం జరిగినది . ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో "పల్సస్ మిషన్ ఆత్మనిర్భర్ భారత్"లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల నందు కూడా 100 సబ్సిడీపై రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ తెలిపారు. ఈ విత్తన పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ ,మండల కన్వీనర్ సునీల్, మండల నాయకులు పెద్ద తిప్పయ్య, మల్లికార్జున, రాధాకృష్ణ బెలుగుప్ప గ్రామ వ్యవసాయ సిబ్బంది నాగమణి, శ్రీదేవి రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయాధికారిని తక్షణం సస్పెండ్ చేయాలి.. సిపిఎం నాయకులు



నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

డి.హిరెహాళ్ జూలై 7 ప్రభాతవార్త

విధుల్లో అలసత్వం వహిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ లోకేష్ డిమాండ్ చేశారు. మంగళవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని తలుపుల మూసి తాళం వేసిన వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు పలువురు రైతులు, సిపిఎం నాయకులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించాల్సిన వ్యవసాయ శాఖ అధికారి కృష్ణకిషోర్ రెడ్డి తమ విధుల పట్ల అలసత్వం వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. విధులకు సక్రమంగా హాజరు కాకుండ రైతులకు అందుబాటులో లేకుండ రైతు సమస్యల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవసాయ శాఖ మండల అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలని నినాదాలుచేస్తూ నిరసన తెలుపుతూ ఉన్నతాధికారులు ఈ వ్యవసాయ అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం వేరుశెనగ కోసం వచ్చిన రైతులతో కలిసి మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ముందు బైఠాయించి రైతుల పట్ల మండల వ్యవసాయ అధికారి వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ అరగంట పాటు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం కు చెందిన పలువురు రైతులు వేరుశనగ విత్తనాల కోసం డబ్బులు చెల్లించి నేటికీ 20 రోజులు కావస్తున్నా ఒక్క రైతుకు కూడా ఒక బస్తా వేరుశనగ విత్తనాలను పంపిణీచేసిన దాఖలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను తమ కార్యాలయం చుట్టూ తిప్పుకోవడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇప్పటికే దాదాపు వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం పూర్తయిందని, కేవలం మండల కేంద్రంలోని రైతులకు మాత్రం నేటి వరకు ఒక బస్తా కూడా వేరుశనగ విత్తనాలను పంపిణీ చెయ్యకపోవడంలో ఆంతర్యం ఏమిటని మండల వ్యవసాయ శాఖ అధికారిని ఆయన ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు తమ పొలాలను సేద్యం చేసుకుని విత్తనం విత్తేందుకు సంసిద్ధంగ ఉన్నారని అయితే వ్యవసాయ శాఖాధికారులు రైతులకు వేరుశనగ విత్తనం పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు సమాచారం ఇవ్వడం కోసం ఒక అధికారి కూడా లేకుండా కార్యాలయాన్ని పూర్తిగా మూసివేయడం ఆ అధికారి విధుల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఆలసత్వం కు ఇది నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ అధికారి వ్యవహారంపై ఉన్నతాధికారులు సకాలంలో చర్యలు చేపట్టకపోతే సిపిఎం పార్టీ రైతులకు అండ రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు బసవరాజు, అంపన్న, దుర్గన్న, హనుమంత, ఎర్రిస్వామి, నీలప్ప, మల్లమ్మ, సరస్వతి, శంకరమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అప్రమత్తంగా విజయవంతం చేయాలి

## మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు



స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, జూలై 7 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండల పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో అప్రమత్తంగా, పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలంలోని 45 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు జాబితా తయారీ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి బూత్ స్థాయిలో పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారు లేదా నిబంధనలకు విరుద్ధంగా నమోదైన పేర్లను గుర్తించి ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. అదే సమయంలో కొత్తగా అర్హత పొందిన యువ ఓటర్ల పేర్లు నమోదు చేయించడం, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితాను రూపొందించడంలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితా ద్వారానే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని వెంకటేశులు పేర్కొన్నారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రతి బూత్లో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బోయ లక్ష్మీదేవి రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపంపల్లి రామాంజనేయులు, చాపిరి సింగిల్ విండో అధ్యక్షుడు మల్లిపల్లి నారాయణ, మాజీ మండల కన్వీనర్ డీకే రామాంజనేయులు, మాజీ జెడ్పీటీసీ కొల్లాపూరప్పతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ సర్వే వేగవంతం చేస్తున్న వైసీపీ నాయకులు



ఓటర్ సర్వేలో పాల్గొన్న వైసిపి నాయకులు

కనేకల్, జూలై 07 ప్రభాతవార్త

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్వే) కార్యక్రమాన్ని కనేకల్ పట్టణంలో ఉరవకొండ రోడ్డు నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి టౌన్ కన్వీనర్ సర్మాస్ సాబ్ ఆధ్వర్యంలో, కార్యకర్తలు,అధికారులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు బీఎల్వోలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ సర్వే చేపట్టారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు కావాలని, సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో క్షేత్రస్థాయిలో, పనిచేస్తున్నామని నాయకులు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి. టౌన్ కన్వీనర్ సర్మాస్ సాబ్ మాజీ మెంబర్ నబి ఇతర నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం తాగునీటి కోసం బోరు వేయించిన ఎమ్మెల్యే

బ్రమ్మసముద్రం జూలై 7 ప్రభాతవార్త



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం

మండలం పరిధిలోని గుండి గాని పల్లి గ్రామంలో వేదవతి నది ఒడ్డున వెలసిన పురాతన శివుని దేవాలయం దగ్గర తాగునీరు లేక భక్తాదులు ఇబ్బంది పడుతున్నారని గుండి గాని పల్లి గ్రామం ప్రజలు నాయకులు ఎమ్మెల్యేని కలిసిన మరుసటి రోజు శివాలయం దగ్గర గౌరవించుకోవాలని ఎమ్మెల్యే చెప్పగానే సోమవారం రాత్రి బోరు వేయించగా పుష్కలంగా నీరు లభించినందుకు గ్రామ ప్రజలు తెదేపా నాయకులు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గుండిగాని పల్లి గ్రామ తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అవసరం

## కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్



కామక్క పల్లి గ్రామ ప్రజలతో సిఐ గంగాధర్

కళ్యాణదుర్గం రూరల్ జూలై 7 ప్రభాతవార్త

ప్రస్తుత పరిస్థితులలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరం ఉంటుందని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ పేర్కొన్నారు ఆయన రూరల్ మండల పరిధిలోని కామక్కపల్లి గ్రామ పికెట్ను మంగళవారం తనిఖీ నిర్వహించారు. పికెట్లో ఉన్న సిబ్బందికి విధుల నిర్వహణ, అప్రమత్తత గురించి మరియు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించే అంశాలపై సూచనలు ఇచ్చారు అనంతరం గ్రామస్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు, శాంతిభద్రతల పరిస్థితుల గురించి చర్చించారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.. మహిళలపై జరిగే నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, బాల్య వివాహాల నివారణ, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించి సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్లైన్కు ఫిర్యాదు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం హెల్మెట్ ధరించడం, వాహన సీటుబెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రజలకు వివరించి గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.

# పార్థసారథికి బీజేపీ నేతల అభినందనలు

లేపాక్షి, జూలై 7 ప్రభాతవార్త

నంద్యాల జిల్లా బీజేపీ ఇన్చార్జ్గా బాధ్యతలు చేపట్టిన పి.డి.పార్థసారథికి లేపాక్షి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఆర్జీహెచ్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్థసారథి గతంలో రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, తిరుపతి జిల్లా ఇన్చార్జ్గా పార్టీకి విశేష సేవలందించారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు బద్రి, దత్తు, నిరుగంటి ఆంజనేయులు, నాగేంద్ర, నరసింహామూర్తి, రవిశంకర్, గోపాల్, నాగరాజు, చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

# జిఒ నెంబర్ 396ను రద్దు చేయాలని సబ్‌రిజిస్ట్రార్‌కు వినతి



సబ్‌రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దస్తావేజు లేఖరులు

చిలమత్తూరు, జూలై 7 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఒ నెంబర్ 396ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ చిలమత్తూరు మండల కేంద్రంలోని దస్తావేజు లేఖరులు మంగళవారం సబ్‌రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఒనెంబర్ 396ద్వారా దస్తావేజు లేఖరుల జీవనోపాధి దెబ్బతినేలా వుందన్నారు. ప్రజలకు న్యాయపరమైన భద్రతతో దస్తావేజులు సిద్ధంచేసే తమసేవలను నిర్వీర్యం చేయడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని పిపిపి విధానం వల్ల ప్రజల ఆస్తులను ప్రైవేట్ పరం చేయడం ఎంత వరకు సబబన్నారు. కావునా ప్రభుత్వం వెంటనే జిఒ నెంబర్ 396ను రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.

# సర్ విధుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

గుంతకల్లు, జూలై 7 ప్రభాతవార్త



మండల విద్యాధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సర్ విధుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని కో ం ు త ్ రా మంగళవారం ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల విద్యాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు బోధన అనంతరం సర్ విధులు నిర్వహించడం ఇబ్బందిగా మారిందన్నారు. ఉన్నత పాఠశాలల్లో పాఠశాల సమయం అనంతరం కూడా పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దీంతో విధులు నిర్వహించడం కష్టంగా మారిందన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో టీఎస్‌యుఎస్, యుటిఎఫ్, ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి మండల కన్వీనర్‌గా బాబయ్య

గుత్తి, జూలై 7 ప్రభాతవార్త



బిజెపి మండల కన్వీనర్‌గా బాబయ్య ఎంపికైన దృశ్యం

భారతీయ జనతా పార్టీ గుత్తి మండల కన్వీనర్‌గా బసినేపల్లి గ్రామానికి చెందిన పాలమూరు బాబయ్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మంగళవారం గుత్తిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ వెంకప్ప, నాయకులు నూరుల్ హాసన్‌బాష, ప్రేమ్‌కుమార్, రంగరాజు, ఓబులయ్య, కవితాశర్మ, నాగరాజు, మహేంద్ర, కరీం, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణం ప్రతి ఒక్కరు చేయాలి

## విశ్వహిందూ పరిషత్



హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న మహిళలు పిల్లలు

కనేకల్లు జూలై 07 ప్రభాతవార్త

హనుమాన్ పారాయణం మానవాళికి శుభప్రదం అని విశ్వహిందూ పరిషత్ నాయకులు అన్నారు. కనేకల్ శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం దేవి, దేవతలకీర్తనలు, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ప్రతి మంగళవారం మన కనేకల్ గ్రామంలో గల ఒక దేవాలయం నందు హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. కావున ప్రతి మంగళవారం సాయంకాలం 6:00 నుండి జరుగు ఈ హనుమాన్ చాలీసా కార్యక్రమమునకు మన హిందూ బంధువులు అందరూ సంకటితమై ఈ కార్యక్రమంలో సకుటుంబ సపరివారంగా హాజరై మన హిందూ సమాజంలో ఐక్యమత్యం తోపాటు భక్తి భావన కూడా పెంచుకొనవల్సిందిగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు రవి స్వామి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ హెచ్ఎం భారతి పురోహితులు వేణు స్వామి మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోండి



ఎంఈఓ కు వినతి పత్రం ఇస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

హిందూపురం టౌన్ జూలై 07 ప్రభాతవార్త

హిందూపురం పట్టణం ముదిరెడ్డిపల్లిలో ఓ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిపై విచారణజరిపి శాఖపరమైనచర్యలు తీసుకోవాలని మంగళవారం విద్యార్థిసంఘంనాయకులు ఎంఈఓ2 ప్రకాష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థినిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించినప్రధానోపాధ్యాయుడిపై పారదర్శకం గా విచారణ జరపాలని రాజకీయ జోక్యం లేకుండా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహామూర్తి, బాబావలి, నాగేంద్ర, బద్రీనాథ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# వార్డెన్‌పై దాడిచేసి కొట్టిన కళాశాల హాస్టల్ విద్యార్థి..!

## -పోలీసులకు పిర్యాదు చేసిన వార్డెన్ బి.ఎస్.మహబూబ్ షరీఫ్



బాధిత వార్డెన్ బి.ఎస్.మహబూబ్ షరీఫ్ (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, జూలై 7 ప్రభాతవార్త

తనపై హాస్టల్ విద్యార్థి ఒకరు దాడి చేసి కొట్టాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల బాలుర వసతిగృహం వార్డెన్ బి.ఎస్.మహబూబ్ షరీఫ్ మంగళవారం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత వార్డెన్ బి.ఎస్.మహబూబ్ షరీఫ్ మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మొదటి సంవత్సరం నుంచి కూడా హాస్టల్, కళాశాలకు సక్రమంగా హాజరు కావడంలేదన్నారు. చదువును నిర్లక్ష్యం చేస్తూ డ్రైవింగ్ లైసెన్సు లేకుండానే కారు నడుపుతూ బాడుగలకు వెళుతున్నాడన్నారు. తాను పలుమార్లు లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని హాస్టల్‌లో ఉండి క్రమం తప్పకుండా కళాశాలకు వెళ్లి బాగా చదువుకోవాలని సూచించడం జరిగిందన్నారు. అయినా అతనిలో మార్పు రాలేదని బయోమెట్రిక్ హాజరు కూడా వేయడం లేదన్నారు. హాస్టల్‌లో సక్రమంగా ఉండకుండా అప్పుడప్పుడు వచ్చి వెళుతుండటంతో అతని పేరును నిబంధనల మేరకు తొలగించాల్సి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని నా ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలిసి కూడా దాడి చేసి కొట్టాడన్నారు. అతనివల్ల తనకు ప్రాణ భయం ఉందని విధి నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని విద్యార్థిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని బాధిత వార్డెన్ బి.ఎస్.మహబూబ్ షరీఫ్ పోలీసులకిచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. తనకు పక్షవాతం వచ్చిందని కుడి చేయి కూడా పనిచేయడం లేదని చాలా ఇబ్బందులు పడుతూ ఇక్కడ విధులు నిర్వహించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# 'సర్' ఇంటింటి సర్వేను పకడ్బందీగా పూర్తి చేయండి

## -లత్తవరంలో ఈఎఫ్‌ల డిజిటలైజేషన్ తనిఖీ చేసిన తహశీల్దార్ పి.జి.అరుణ



సర్‌పై సమీక్ష నిర్వహిస్తున్న తహశీల్దార్ పి.జి.అరుణ

ఉరవకొండ, జూలై 7 ప్రభాతవార్త

సర్-2026 సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని తహశీల్దార్ పి.జి.అరుణ బీఎల్‌వోలకు సూచించారు. మండల పరిధిలోని లత్తవరం గ్రామంలోని 155, 156 పోలింగ్ స్టేషన్ల పరిధిలో జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేష్ ప్రక్రియను మంగళవారం తహశీల్దార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్



నూతన తహశీల్దార్ పి.జి.అరుణను సన్మానిస్తున్న దృశ్యం

పి.జి.అరుణ మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ వివరాలను ఎన్యుమరేషన్ ఫారంలో పొందుపరిచి ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటోను జతచేసి బీఎల్‌వోకు తిరిగి తప్పనిసరిగా అందజేసి రసీదు పొందాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందించని వారి పేర్లు ఈనెల 21వ తేదీన ప్రచురించే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో నమోదు కావని ఈ విషయాన్ని ఓటర్లు గమనించాలన్నారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరులేని వారి నుండి ఓటరుగా నమోదుకై దరఖాస్తులు స్వీకరించి విచారణ అనంతరం అర్హులను సెప్టెంబర్ 22 తేదీన ప్రచురించే తుది ఓటరు జాబితాలో నమోదు చేయబడుతుందన్నారు. ఓటరు వారి ఇంటి నుండే వారి ఎన్యుమరేషన్ ఫారం వివరాలను ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. కాగా తొలిసారి లత్తవరం గ్రామానికి విచ్చేసిన నూతన తహశీల్దార్ పి.జి.అరుణను మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప పంచాయతీ పరిపాలన అధికారి, సచివాలయ సిబ్బందితో కలిసి శాలువాకప్పి సన్మానించారు.

# రాష్ట్ర కురుబ సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ప్రవీణ్‌కుమార్



కురుబ ప్రవీణ్‌కుమార్

చిలమత్తూరు, జూలై 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబసంఘం అసోసియేట్ ప్రెసిడెంట్‌గా చిలమత్తూరు మండలానికి చెందిన ప్రవీణ్‌కుమార్‌ను కురుబ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు నియమించారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రవీణ్‌కుమార్ గతంలో చిలమత్తూరు మండల అధ్యక్షులుగా దాదాపు ఎనిమిది సంవత్సరాలు, హిందూపురం తాలూకా అధ్యక్షులుగా ఆరు సంవత్సరాలు, అనంతరం జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ కురుబ సంఘం బలోపేతానికి, సామాజిక సేవకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన అందించిన సేవలను గుర్తించి రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ పదవిని అప్పగించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంఘం అభివృద్ధికి, కురుబ సంక్షేమానికి ప్రవీణ్‌కుమార్ నిస్వార్థంగా, నిజాయితీతో సేవలందించాలని రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు ఆకాంక్షించారు.

# డిపార్ట్‌మెంటల్ పరీక్షలు ఏర్పాట్లను సమీక్షించిన డిఆర్ఓ కొండయ్య

పుట్టపర్తి , జూలై 7, ప్రభాతవార్త

స్థానిక సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 8, 9 తేదీలలో జరగనున్న డిపార్ట్‌మెంటల్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. 8వ తేదీ ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. 9వ తేదీ ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్ష జరుగుతుంది.పరీక్షల నిమిత్తం అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ రవాణా ఏర్పాట్లను డి.ఆర్.ఓ సమీక్షించారు. ఈ సమన్వయ సమావేశంలో పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ అధికారులతో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి..ఎంపీపీ



క్రీడా ఛాంపియన్షిప్‌ను ప్రారంబిస్తున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం జూలై 7 ప్రభాతవార్త

క్రీడలు యువతలో క్రమశిక్షణను శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ దాసరి సునీత అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో అనంత క్రీడా ఛాంపియన్షిప్ ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్బంగ ఎంపీపీ సునీత మాట్లడుతూ జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా క్రీడలను ప్రారంబించారు.విద్యార్థులు క్రీడా స్పూర్తితో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపిడివో సాల్మన్,ఎంఇఒ నదియ,లింగా నాయక్, శ్రీరాములు,పెద్దన్న,ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నాగరాజు, మండల కోఆర్డినేటర్ రాజశేఖర్‌రెడ్డి,పీడీలు హనుమేష్,తిప్పయ్య, వెంకట రమణ, వరలక్ష్మి, తోపాటు మండలంలోని వివిద పాఠశాల విద్యార్థులు ,క్రీడాకారులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

## దళితులపై దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలి
### - విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్

అనంతపురం న్యూటౌన్, జూలై 7 ప్రభాతవార్త



పెద్దన్న

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం పిసి ప్యాపిలీ గ్రామంలో మొహరం పండగ రోజున అదే గ్రామానికి చెందిన కొంతమంది పథకం ప్రకారమే దళితులపై పోలీసుల ముందే దాడులు చేసిన పోలీసులు కూడ నివారించ కుండ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఆ పోకిరిలు మరింత రెచ్చిపోయి పసిపిల్లలని చూడకుండ మహిళలని చూడకుండ దాడి చేయడం జరిగిందని ఇదంత పోలీసుల సమక్షంలో జరిగిన వారి పట్ల కేసు నమోదు చేస్తూ కౌంటర్ కేసుగ దళితుల మీద కేసు నమోదు చేయడం సరైంది కాదని తక్షణమే దళితులపై నమోదైన కేసులను తొలగించి దళితులపై దాడులు చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసుతో పాటు హత్యాయత్నం కేసులను నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి కఠినంగ శిక్షించాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశారు. దళితులపై దాడులు చేసిన నిందితులను అరెస్టు చేయకుండ కేసును తప్పుదోవ పట్టించి దళితులను భయభ్రాంతులకు గురి చేస్తే పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## ఓటరు సవరణ జాబితా ప్రక్రియను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



ఓటరు సవరణ జాబితాను పరిశీలిస్తున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం, జూలై 7 ప్రభాతవార్త

ఓటరు సవరణ జాబితా ప్రక్రియను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ దాసరి సునీత పిలుపునిచ్చారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండలంలో జరుగుచున్న సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్బంగా వారు మాట్లడుతూ శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఆదేశాలమేరకు ఓటర్ వెరిఫికేషన్ సర్ కార్యక్రమాన్ని ప్రతి ఓటరు పాల్గొనాలి.18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఓటు తన ప్రథమ హక్కుగా పరిగనించాలని అందుకు సహకరించేలా వారిలో చైతన్యం తేవాలని బిఎల్ఓలకు సూచించారు.ఇప్పటికే ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం పై ఓటర్లు తమ పూర్తి సహాయ సలహాకారాలు అందిస్తావన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విజయవంతం చేయడానికి కీషిచేస్తున్న బిఎల్ఓలను ఎంపీపీ అబినందించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ,టిడిపి నాయకులు ఈశ్వరయ్య,బుల్లే నారాయణస్వామి,నాగార్జున,రమేష్ నాయుడు,వెంకటరాముడు,గంగాధర్ తదితిరులు పాల్గొన్నారు.

## హమలి కాలనీలో ఇరువర్గాల ఘర్షణ
### కౌంటర్ కేసులు నమోదు-ఇద్దరు అరెస్ట్, రిమాండ్ తరలింపు

అనంతపురం క్రైమ్ జూలై 7 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని హమలి కాలనీలోని ఓ ఇంటి మొదటి అంతస్తులో ఉమా మహేశ్వరి, షకీలా కుటుంబాలు పక్కపక్కనే నివాసం ఉంటున్నాయి. మెట్లపై ఉన్న చెత్త ఊడ్చే విషయంలో ఇరు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. దీనిపై అనంతపురము 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. షేక్షావలి, అతని భార్య షకీలా, కుమార్తె యాస్మిన్, అల్లుడు షఫీ ఇతరులపై కేసు నమోదైంది. ఇదిలా వుండగా ఉమా మహేశ్వరి, ఆమె భర్త అనిల్ కుమార్, మరిది రాజేష్‌లపై కేసు నమోదైంది. ఈ కేసుల్లో ఇరువర్గాలకు నోటీసులు జారీ చేసారు. ఇంటి మెట్లపై పడిన కసువు ఊడ్చే విషయంలో గత నెల జరిగిన గొడవల నేపథ్యం లో ఈనెల 1న రాత్రి సుమారు 10:40 గంటల సమయంలో, షేక్షా వలి అల్లుడు షఫీ, అతని బంధువు హసేన్, కలిసి ఉమా మహేశ్వరి ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించారు. బాధితురాలిని, ఆమె భర్తను భయభ్రాం తులకు గురిచేసి, ఆమెను కాలితో తన్ని గాయపరిచారు. అంతేకాకుండా కిటికీ అద్దా లను, కింద ఉన్న ఉమా మహేశ్వరి యొక్క స్కూటీని పగలగొట్టి నష్టం చేకూర్చారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తేది 02.07.2026న అనంతపురము 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో మొత్తం ఆరుగురిపై కేసు నమోదు చేసా రు. నేరం జరిగిన వెంటనే స్పందించిన పోలీసులు ప్రధాన ముద్దాయిలు షఫీ, హసేన్ లను అదుపులోకి తీసుకుని ఈనెల 3న కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఇళ్లలోకి చొరబడి దాడి చేసింది షఫీ, హసేన్ మాత్రమేనని, మిగిలిన ముద్దాయిలు వారికి మద్దతుగా వచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి పాత్రపై ప్రస్తుతం లోతైన విచారణ జరుగుతోంది. ముద్దా యిలు గంజాయి సేవించి గొడవకు వచ్చినట్లు ఫిర్యాది ఆరోపించి నప్పటికీ, పోలీసు విచారణలో అది నిజం కాదని తేలింది. నిందితులు గొడవ సమ యంలో కేవలం మద్యం మాత్రమే సేవించి ఉన్నట్లు ధృవీకరించ బడిం దని పోలీసులు తెలిపారు. ఈ గొడవ పూర్తిగా ఇరు కుటుంబాల మధ్య ఉన్న వ్యక్తిగత మనస్పర్ధల వల్ల జరిగిందే తప్ప, దీని వెనుక ఎటువంటి ఇతర కారణాలు గానీ, రాజకీయ కారణాలు గానీ లేవన్నారు. ప్రజలు ఇటువంటి వ్యక్తిగత గొడవలపై తప్పుడు సమాచారంతో వస్తున్న వదంతులను నమ్మ వద్దని టూటౌన్ సి.ఐ పుల్లయ్య పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## గణేష్ యాదవ్ కు సన్మానం

అనంతపురం క్రైమ్, జూలై 7 ప్రభాతవార్త



గణేష్ యాదవ్ ను సన్మాని స్తున్నకాంగ్రెస్ నాయకులు

అనంతపురం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో తిదిది ఇంచార్జ్ గణేష్ యాదవ్‌కి ఆ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సమా వేశానికి కదిరి నుండి ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కే ఇందాదు ర్లఖాన్. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖుదాబకష్ అష్రఫ్ కదిరి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాబా ఫక్రుద్దీన్ షౌకత్ అలీ పాల్గొని గణేష్ యాదవ్ కి సన్మానం చేశారు.

# చిన్నారి రిత్విక కుటుంబానికి స్వర్ణకార సంఘాల ఆర్థిక సాయం



చిన్నారి రిత్విక కుటుంబానికి ఆర్థిక సాయం అంజదేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జూలై 7 ప్రభాతవార్త

నాలుగేళ్ల కూడా నిండని తన కూతురు రిత్విక హత్యకు గురైన బాధను తట్టుకోలేక అనారోగ్యానికి గురైన రామాచారిని విశ్వకర్మ పంచవృత్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు, స్వర్ణకార కార్మిక, వర్తకులు పరామర్శించారు. పులివెందులలోని ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న రామాచారి కుటుంబానికి మంగళవారం భాస్కర్ బాబుతోపాటు స్థానిక స్వర్ణకార కార్మిక, వర్తక సంఘాల నాయకులు రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ బాబు మాట్లాడుతూ.. కూతురు మరణాన్ని జీర్ణించుకోలేక రామాచారి అనారోగ్యానికి గురికావడం బాధాకరమన్నారు. చిన్నారి రిత్వికను పొట్టనబెట్టుకున్న నిందితురాలు స్వాతికి కఠినమైన ఉరిశిక్ష పడేలా యావత్ రాష్ట్ర ప్రజల తరపున న్యాయపోరాటం చేస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పులివెందుల స్వర్ణకార సంఘం అధ్యక్షులు నూరుల్లా మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా రామాచారి కుటుంబానికి ఎలాంటి అవసరమొచ్చినా తామంతా ముందు ంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు సనత్ కుమార్ ఆచారి మాట్లా డుతూ.. రాష్ట్రవ్యా ప్తం గా ఉన్న విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులంతా ఈ కుటుంబానికి అండగా ఉంటారని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా స్వర్ణకార సం క్షేమ సంఘం సహాయ కార్య దర్శి ముష్టూర్ శ్రీనివాస్ ఆచారి మాట్లాడుతూ.. తమ సంఘం తరపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అంది స్తామని భరోసా ఇచ్చారు. కార్యక్ర మంలో స్థానిక స్వర్ణకార సంఘ నాయకులు ప్రకాష్ ఆచారి, బొల్లు రవి, అమానుల్లా, కృష్ణమాచారి, షబ్బీ ర్, ఈశ్వరయ్య, ఖాదర్, మహేష్ ఆచారి, లోకేష్ ఆచారి, షాకీర్, పలువురు స్వర్ణకార కార్మికులు, వర్తకులు పాల్గొన్నారు.

# రాప్తాడు మార్కెట్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన చైర్మన్ సుధాకర్ చౌదరి



మాట్లాడుతున్న చైర్మన్ సుధాకర్ చౌదరి

రాప్తాడు, జులై 7 ప్రభాతవార్త

రాప్తాడు మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ చౌదరి, రాప్తాడు టిడిపి మండల కన్వీనర్ పంపు కొండప్ప, ఎండోమెంట్స్ ఈవో రామాంజనేయులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల పరిస్థితులు, మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు, అభివృద్ధి అవకాశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ చౌదరి, టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప రాప్తాడు మండల రైతులు ఎదుర్కొంటున్న మార్కెటింగ్ సమస్యలను ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మండలంలో పండే వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. దేవాదాయ శాఖకు చెందిన ప్రభుత్వ భూమిని మార్కెట్ యార్డ్ కోసం కేటా యించేలా చర్యలు తీసుకోవడం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. మార్కెట్ యార్డ్ ఏర్పాటుతో రైతులకు తమ పంటలను స్థానికంగానే విక్రయించే అవకాశం లభించడంతో పాటు, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం లభించి రాప్తాడు ప్రాంత అభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు గంగులకుంట కృష్ణ, మార్కెట్ యార్డ్ కార్యదర్శి మల్లిక, డైరెక్టర్లు చెన్నకేశ వులు, స్వర్ణక్క, ఎండోమెంట్స్ ఈవో రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ, డిగ్రీ, పీజీ కళాశాల, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మధ్య అవగాహన ఒప్పందం



ఎంఓయు మార్చుకుంటున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 7 ప్రభాతవార్త

స్థానిక ఎస్వీ, డిగ్రీ, పీజీ కళాశాలలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మార్గదర్శకత్వంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురం స్పోక్, ఎస్.వి.డిగ్రీ అండ్ పీజీ కళాశాల, మధ్య విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, స్టార్టప్ సంస్కృతి, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలతో అనుసం ధాన ం, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంపై రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ డా.హాఫీజ్ బాషా, ఎస్.వి.డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ. వి.ప్రసాద్ సంతకాలు చేశారు. దీని ద్వారా ఇన్నోవేషన్ వర్క్‌షాప్‌లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, మెంటరింగ్, పరిశ్రమ లతో అనుసంధానం, ఇంక్యూబేషన్ సహాయం, పారిశ్రామికవేత్తలుగా ఎదగడా నికి అవసరమైన మార్గనిర్దేశం అందించబడుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, స్వయం ఉపాధి పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఉమ్మడిగా పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రతినిధులు మాట్లాడుతూ..ఈ అవగాహన ఒప్పందం విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉప యోగకరంగా ఉండటంతో పాటు, నూతన ఆవిష్కరణలు, స్టార్ట ప్‌ల అభివృద్ధికి బలమైన వేదిక గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పార్టనర్‌షిప్ అసోసియేట్ పి.పరమేష్ నాయక్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్, ఐఐసీ కన్వీనర్ యస్.రిజ్వానా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ వల్లనే మాదిగల్లో ఆత్మస్థైర్యం
## - ఎమ్మార్పిఎస్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్



కేక్ కట్ చేస్తున్న బండారు శంకర్ తదితరులు

అనంతపురం న్యూటౌన్, జూలై 7 ప్రభాతవార్త

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో మాదిగలకు ఆత్మ స్థైర్యం వచ్చిందని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు.

32 వ ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఎమ్మా ర్పీఎస్ జెండాను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇదే రోజు ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ.. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భ వించి నేటికి 32 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. మంద కృష్ణమాదిగ నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య మాది గలు ఢిల్లీ స్థాయిలో పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించు కోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్య క్షులు హరిగోపాల్, జిల్లా అధ్యక్షుడు బం డారు కదిరప్ప, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, జిల్లా అధ్యక్షులు మన్నె పాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేపీ నాగేష్, జిల్లా ప్రధాన కార్య దర్శి అశోక్ కుమార్, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసి శీనా, లీనినీ నగర అధ్య క్షులు మీసాల నాగభూషణ, సీనియర్ నాయకు కుమ్మర పామిడి లాలెప్ప, రేకులకుంట రామాంజీ, బుడగజంగాల సంఘం నేత సిరి శాల అంజి తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీవోల నియామక అధికారిగా చీఫ్ కమిషనర్ ప్రతిపాదనను ఉపసంహారించాలి
## - రాష్ట్ర ప్రభుత్వానికి సీటీ ఎన్జీఓల సంఘం విజ్ఞప్తి



భవనారి వెంకటేష్ బాబు

అనంతపురం న్యూటౌన్, జూలై 7 ప్రభాతవార్త

సీనియర్ అసిస్టెంట్లు, జీఎస్టీవోలకు నియామక అధికారిగా చీఫ్ కమిషనర్‌ను ప్రతిపాదించడం పరిపాలనా వికేంద్రీకరణకు, రాష్ట్రపతి ఉత్తర్వు లు-2025, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371డి స్ఫూర్తికి విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ ది కమర్షియల్ ట్యాక్సెస్ ఎన్జీఓస్ అసోసియేషన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ అంశంపై సంఘం ఈ నెల నాలుగున చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్‌కి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించి, సీనియర్ అసిస్టెంట్లు, జీఎస్టీవోలకు నియామక అధికారిగా ప్రస్తుతం అమలులో ఉన్న విధంగానే జోనల్ స్థాయిలో జాయింట్ కమిషనర్‌నే కొనసాగించాలని కోరింది. అలాగే ఈనెల 6న ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైనాన్స్ కమర్షియల్ ట్యా క్సెస్ (రెవెన్యూ) పీయూష్ కుమార్‌కి ఈమెయిల్ ద్వారా మరో వినతి పత్రాన్ని పంపి, ఈ ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకుని సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది ఈ మేరకు ప్రభుత్వం ప్రతి పాదనను పునఃసమీక్షించి, జోనల్ స్థాయిలో జాయింట్ కమిష నర్‌నే సీనియర్ అసిస్టెంట్లు, జీఎస్టీవోల నియామక అధికా రిగా కొనసాగిస్తూ తగిన ఉత్తర్వులు జారీ చేయాలని సం ఘం రాష్ట్ర అధ్యక్షులు భవనారి వెంకటేష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోలు సుధాకర్ రావు సంయుక్త ప్రకటనలో కోరారు.

# నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఘోర వైఫల్యం



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, జూలై 7 ప్రభాతవార్త

ప్రశ్నించే గొంతుకలను పోలీసులతో అణచివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం అని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.సంతోష్ కుమార్, ఎం.యుగంధర్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా జనరల్ బాడీ సమావేశం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు కోట్రేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎం.యుగంధర్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరయ్యారు. జిల్లా నలు మూలల నుంచి వచ్చిన యువజన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగం రోజురో జుకూ పెరుగుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు యువతకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. అలాగే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, నోటిఫికేషన్లలో పారదర్శకత పాటించాలని, పరీక్షల నిర్వహణలో జాప్యాన్ని నివారించాలని కోరారు. ఈ డిమాండ్లు నెరవేర్చే వరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యం లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిరంతర ప్రజా ఉద్యమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు నూతన జిల్లా సమితిని ఎన్ను కోవడం జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఏ.ధనుంజయ జి.దు ర్గాప్రసాద్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కే.కోటే ష్ జిల్లా ఆఫీస్ బేరర్స్‌గా కుళ్లా యి స్వామి దేవేంద్ర, వంశీ కృష్ణ, ఆనంద్, కుమార్ నాయక్, లోకేష్, నవీన్ 33 కార్య వర్గం 63 జిల్లా సమితి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి పెద్దనాన్న లక్ష్మిరెడ్డి మృతి
## - లక్ష్మిరెడ్డి భౌతికయానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు



నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి

అనంతపురం, జులై 7 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని శాంతినగరలోని గౌరవ గార్డెన్‌లో నివాసంలో ఉన్న పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి స్వయాన తల్లి పల్లె ఉమా అక్కగారైన కీ శే.పుష్పవతి భర్త లక్ష్మిరెడ్డి, అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి కుటుంబ సభ్యులు లక్ష్మిరెడ్డి నివాసానికి విచ్చేసి ఆయన కుమారుడు స్వరూప్, కుమార్తెలు చంద్రిక, మాధవిలను పరామర్శించారు. శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కుటుంబ సభ్యులు ఓదార్చారు. అనంతరం అనంతపురం మండలం ఆలమూరు రోడ్డులోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో జరిగిన లక్ష్మిరెడ్డి అంత్యక్రియలకు పల్లె కుటుంబ సభ్యులు పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుటుంబ సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి, సౌభాగ్యరాణి కుటుంబ సభ్యులు హాజరై మృతుడు లక్ష్మిరెడ్డి భౌతికయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వరూప్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరా లని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కేకే ఇం జనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, పీవీ కేకే ఇంజనీ రింగ్ కళాశాల ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు !

రాప్తాడు, జులై 7 ప్రభాతవార్త

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ అనుబంధ సంఘాల హాజరవ్వడం జరిగింది. రాప్తాడు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అదేవిధంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు 62 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో కేక్ కట్ చేయడం జరిగింది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో కష్ట నష్టాలతో కూడిన ఉద్యమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ కోసం వికలాంగుల కోసం వితంతువుల కోసం ఆరోగ్యశ్రీ కోసం ఎన్నో ఉద్యమాలు చేసి 32 సంవత్సరాల నుంచి ఒకటే పోరాటంతో ఒం టరి పోరాటంతో ఎంతమంది అవునన్నా కాదన్నా ఉద్యమంలో ముందుకు వెళ్లిన మందకృష్ణ మాదిగ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అదే విధంగా ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా ఎంఆర్ పిఎస్ మహిళ అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్ర కుమారి, ఎస్సీ కన్వీనర్ జూటూరు లక్ష్మన్న ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమానికి స్వతంత్ర కుమారి హాజరు కావడం జరిగింది అదేవిధంగా నరసింహులు మాదిగ లక్ష్మన్న మాదిగ లక్ష్మీనరసింహ మాదిగ చిట్టెమ్మ మాదిగ జయమ్మ మాదిగ జన మాదిగ ఆదినారాయణ మాదిగ జన మాదిగ మారెప్ప మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న మైనార్టీ నేతలకు మెగా జాబ్ మేలా

అనంతపురం న్యూటౌన్, జులై 7 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మైనార్టీలు (ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధులు, జైనులు, సిక్కులు, పారశీకులు) నిరుద్యోగ యువతీ యువకులకు ఈ నెల 11న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి జి.రామసుబ్బారెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇందులో 10వ తరగతి, వొకేషనల్, ప్రొఫెషనల్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలని, ఇతర వివరాలకు 9849901138లో సంప్రదించాలని అందులో పేర్కొన్నారు.

## శ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామికి ఘన స్వాగతం

అనంతపురం కల్చరల్, జూలై 7 ప్రభాతవార్త



శ్రీ విధుశేఖర భారతీ తీర్థ స్వామికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

శ్రీ శృంగేరి శంకర పీఠాధిపతులు శ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి వేద పండితులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. విజయ యాత్రలో భాగంగా ఓర్వకల్లు నుండి లేపాక్షి గోరి బిదునూర్ వెళ్తూ మార్గంలో గుత్తి రోడ్డు నందు గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంకు విచ్చేశారు. వేద పండితులు స్వామి వారికి పూర్ణ కుంభంతో వేద మంత్రాలతో స్వాగతం పలకగా పైన వెలసిన అభయ ఆంజనేయస్వామి మందిరంలోకి వెళ్లి స్వామి పూజలు నిర్వహించారు. భక్తులను ఆశీర్వదిస్తూ లేపాక్షికి బయలుదేరారు. కార్యక్రమంలో శారదనగర్ శృంగేరి శంకరమఠం బ్రాంచ్ హెడ్ సత్యప్రసాద్, బ్రాహ్మణ సంఘం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ డిశ్చార్జ్

అనంతపురం న్యూటౌన్, జులై 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న జి.రామ సుబ్బారెడ్డి గత శుక్రవారం రాత్రి అస్వస్థకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని సూర్య ఆసుపత్రిలోకి తరలించారు. అక్కడ డాక్టర్లు మూడు వైద్య పరీక్షలు చేసి మెదడులో నరం చిట్లిందని గుర్తించి మూడు రోజులు చికిత్స అందించారు. చికిత్స అనంతరం మంగళవారం ఉదయం మరొకసారి వైద్య పరీక్షలు చేసి ఎలాంటి ఇబ్బందులు లేవని గుర్తించి డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఈ వారం అంతా విశ్రాంతి తీసుకొని మరొకసారి వైద్య పరీక్షలు చేయించుకొని తర్వాత విధులకు జాయిన్ కానున్నారు. ఖాళీపోస్టులు భర్తీ అయ్యేనా?:ఉమ్మడి అనంతపురం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ కార్యాలయంలో గత కొన్నేళ్లుగా పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో అసిస్టెంట్ డైరెక్టర్ అనంతపురం జిల్లా, అటు శ్రీ సత్యసాయి జిల్లాల్లో జరిగే జిల్లా కలెక్టర్ల సమావేశాలకు, ఇతర కార్యక్రమాలకు హాజరు కావలసి ఉంది. దీంతో గత కొన్ని నెలలుగా పని ఒత్తిడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందులో భాగంగానే 5 రోజుల క్రితం బీపీ ఎక్కువ కావడంతో అస్వస్థకు గురయ్యారు. సకాలంలో ఆసుపత్రికి తరలించడంతో ఎలాంటి ప్రాణాపాయం లేకుండా బయటపడ్డారు. ఇప్పటికైనా జిల్లా,రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి జిల్లా కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను నేరుగా లేదా డిప్యూటేషన్ మీద భర్తీ చేసి అధికారులకు పని ఒత్తిడి తగ్గించాలని మైనారిటీ ప్రజలు కోరుతున్నారు.

## దళిత రైతు భూమి ఆక్రమణపై చర్యలు కోరుతూ ఫిర్యాదు.

గార్లదిన్నె, జులై 7,ప్రభాత వార్త



లక్ష్మమ్మ పొలాన్ని పరిశీలిస్తున్న దళిత సంఘాల నాయకులు

గార్లదిన్నె మండలం కోటంక గ్రామానికి చెందిన దళిత రైతు పోలికి లక్ష్మమ్మ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి నాయకులు కోరారు. మంగళవారం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బండారు కుళ్లాయప్ప, సమితి వ్యవ స్థాపక అధ్య క్షుడు మీనుగ గోపాల్ బాధి తురాలి పొ లాన్ని పరిశీ లించారు. అనంతరం గార్లదిన్నె పోలీ సులకు ఫిర్యా దు చేసి, భూ రికార్డుల ప్రకా రం భూమిని బాధితురాలికి అప్పగించి, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**PUBLIC NOTICE**

**VARAHA BIOLOGICALS PRIVATE LIMITED**

Notice is hereby given to the general public that VARAHA BIOLOGICALS PRIVATE LIMITED proposes to commence the manufacture of the following agricultural input products at its manufacturing facility, subject to obtaining the necessary statutory approvals and licences from the competent authorities:

- Biofertilizers
- Organic Fertilizers
- Bio-stimulants
- Micronutrient Fertilizers
- Plant Growth Promoters
- Soil Conditioners

*Manufactured by:*
VARAHA BIOLOGICALS PRIVATE LIMITED
*Corporate Office:*
Door No. 35-59, A. Narayanapuram Village, Ananthapuramu, Andhra Pradesh-515004
*Manufacturing Unit:*
Plot No. 75, Survey No. 164/1, Industrial Estate, Ananthapuramu, Andhra Pradesh - 515004

**JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR**
JNTUA COLLEGE OF ENGINEERING, ANANTHAPURAMU - 515 002,(A.P.), INDIA

**e-Procurement Tender Notices**

| | |
|---|---|
| 1. | Removal of Old damaged Wooden flooring and Replacing with new Wooden flooring in NTR Auditorium, JNTUniversity, Ananthapuramu. With Tender ID No. 958853 |
| 2. | Construction of CC bed and provisions installation of 125 KVA Generator at CSE Building at JNTUA College of Engineering, Ananthapuramu. With Tender ID No. 958854 |

Further Details can be seen at e-procurement market place i.e.,www. tender.apeprocurement.gov.in. Sd/- REGISTRAR

వార్త CLASSIFIEDS వార్త

**CHANGE OF NAME**

I, JAMMALAMADUGU SHAIK AHAMAD BASHA S/o SHAIK HUSAIN, R/o 6-76, Puttaparthi Street, Kadiri, Anantapur, Andhra Pradesh-515591, have changed my name to SHAIK AHAMAD BASHA.
(Ro.No.13754)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

04ATP07.qxd:04ATP07.qxd 08/07/26 11:14 PM Page 1



# విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు

## ప్రతి పేదింట్లో విద్యా దీపం వెలగాలి - గ్రామీణ విద్యార్థులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు సొంత నిధులతో 7 వేల సైకిళ్ల పంపిణీకి సిద్ధం - "దూరం" చదువుకు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో ముందడుగు

కళ్యాణదుర్గం, జూలై 7 ప్రభాతవార్త

విద్యే సమాజాభివృద్ధికి పునాది, విద్యార్థుల అభ్యున్నతే దేశ ప్రగతికి మూలస్తంభమనే భావనతో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మరో దాతృత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలకు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లే పేద విద్యార్థుల కష్టాలను గుర్తించి, తన సొంత నిధులతో 7 వేల మంది విద్యార్థులకు నాణ్యమైన సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఇటీవల నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా పాఠశాలలను పరిశీలించిన ఎమ్మెల్యే, దూరప్రాంతాల నుంచి నడుచుకుంటూ లేదా ఇబ్బందులతో ఆటోల్లో ప్రయాణిస్తూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల పరిస్థితిని స్వయంగా గమనించినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, రవాణా సౌకర్యాల లేమి కారణంగా ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తే వారు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకుని విద్యలో మరింత రాణించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సేకరించిన వివరాల ఆధారంగా అర్హులైన సుమారు 7 వేల మంది బాలబాలికలకు దశలవారీగా సైకిళ్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం లోని తన నివాసంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న సైకిళ్ల నాణ్యతను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. త్వరలోనే గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభిస్తా మని తెలిపారు. "పేదరికం ఉన్నత విద్యకు అడ్డుకాకూడదు... ప్రతి ఇంట్లో విద్యా దీపం వెలగాలి... ప్ర తి విద్యార్థి తన కలలను సాకారం చేసుకునే అవకాశం పొందాలి" అనే ఆకాంక్షతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొ న్నారు. సమాజానికి కొంతైనా తిరిగి ఇవ్వాలనే సేవాభావంతో, విద్య ద్వారా పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపా లనే లక్ష్యంతో ఈ దాతృ త్వ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.



: సైకిళ్ల నాణ్యతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

# నగరంలో శాంతి భద్రతల విషయంలో రాజీ పడొద్దు త్రీ టౌన్ నూతన సిఐ కౌలుట్లయ్యకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

## ఎమ్మెల్యే త్రీ టౌన్ నూతన సీఐ కాలుట్లయ్య మర్యాద పూర్వక భేటీ

అనంతపురం క్రైమ్ జూలై 7 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేయాలని త్రీ టౌన్ నూతన సీఐ కౌలుట్లయ్యకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యేను సీఐ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం నగరంలోని శాంతిభద్రతల పరిస్థితి, ప్రజల భద్రత, నేరాల నియంత్రణ ఇతర అంశాల్లో మెరుగైన సేవలు అందించేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, ప్రజలకు భద్రత కల్పించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని.. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండద న్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసింగ్ నడుస్తోందని... ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా విధులు నిర్వహించాలని సీఐ కాలుట్లయ్యకు ఎమ్మెల్యే సూచించారు.



ఎమ్మెల్యే ప్రసాదు మర్యాదపూర్వకంగా కలిసిన త్రీ టౌన్ సీఐ కౌలుట్లయ్య

# లేపాక్షి వీరభద్రాలయాన్ని దర్శించిన శృంగేరి పీఠాధిపతి

## - స్వామీజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ - శిల్పకళా విశిష్టతను అడిగి తెలుసుకున్న విధుశేఖరభారతిస్వామీజీ

లేపాక్షి, జూలై 7 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గావీరభద్రస్వామి దేవాలయాన్ని శృంగేరి శారదా పీఠాధిపతులు శ్రీవిధుశేఖరభారతిస్వామీజీ మంగళవారం సందర్శించారు.

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన స్వామీజీకి ఆలయ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని దుర్గాదేవి, వీరభద్రస్వామివారిని దర్శించుకున్న స్వామీజీ, అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని నాట్యమం టపాన్ని సందర్శించి అక్కడి అద్భుత శిల్పకళా విశిష్టతను, చారిత్రక ప్రాధాన్య తను అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏ సురేంద్ర, ఆలయ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు.



ఏడు పడగల నాగేంద్రుని వద్ద విధుశేఖర భారతి స్వామీజీ

# లేపాక్షి సచివాలయంలో సర్ నమోదు ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ ఆకస్మికంగా తనిఖీ

## - ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు - ఎలాంటి తప్పులు లేకుండా, ఖచ్చితత్వంతో డేటా ఎంట్రీ పూర్తి చేయాలి - నిర్దేశించిన గడువులోపు నాణ్యతతో పనులు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

లేపాక్షి, జూలై 7 ప్రభాతవార్త

ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.శ్యాంప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం లేపాక్షి సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లేపాక్షి మండలానికి చెందిన పోలింగ్ కేంద్రాల సర్ ఎన్యూమరేషన్ ఫారాల డిజిట లైజేషన్ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. కంప్యూటర్లలో సిబ్బంది నమో దు చేస్తున్న డేటా ఎంట్రీ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించి, రికార్డు లను తనిఖీ చేశారు. నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విభాగానికి సంబంధించిన డిజిటలై జేషన్ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ఇందులో ఎలాంటి చిన్నపాటి తప్పులకూ తావుండకూడదని సిబ్బందిని ఆదేశించారు. పూర్తి ఖచ్చితత్వంతో, నిర్దేశించిన గడువులోగా పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ప్రక్రియను ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గదర్శ కత్వం వహించాలని కలెక్టర్ సూచించా రు. ఈ కార్యక్రమంలో లేపాక్షి తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఒ, స్థానిక ఎన్నికల విభాగపు సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

# ఘనంగా గోనుగుంట్ల జన్మదిన వేడుకలు

## సేవా కార్యక్రమాలతో అభిమానుల సందడి - సాయిబాబా, శివాలయంలో ప్రత్యేక పూజలు అనాథాశ్రమంలో వృద్ధులకు 50 కేజీల బియ్యం అందజేత.. అన్నదాన కార్యక్రమం

ధర్మవరంటౌన్, జూలై 7 ప్రభాతవార్త

ధర్మవరం మాజీ శాసనసభ్యులు శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ (సూరి అన్న) జన్మదినోత్సవాన్ని మంగళవారం ఆయన అభిమానులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రియాంక నగర్‌లో ఉన్న సూరి అన్న వ్యక్తిగత కార్యాలయం వద్ద అభిమానులు భారీ సంఖ్యలో చేరుకొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలు, ప్రజలకు టిఫిన్ ఏర్పాటు చేసి పంచిపెట్టారు. తదుపరి పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయం, శివాలయంలో సూరి అన్న పేరుమీద ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించి ఆయన ఆయురారోగ్యాలు, ప్రజాసేవ మరింత విస్తరించాలని ప్రార్థించారు.

అలాగే గొట్లూరు గ్రామ సమీపంలోని అనాథ ఆశ్రమంలో వృద్ధులకు 50 కేజీల బియ్యం అందజేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సేవ, పేదల పట్ల మానవతా దృక్పథమే సూరి అన్న ప్రత్యేకత అని అభిమానులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏలుకుంట్ల అప్పస్వామి, ఓబులనాయునిపల్లి పెద్దాయప్ప, బిల్వంపల్లి నారాయణస్వామి, రామకృష్ణ, దర్శినమల నాగరాజు, బోడగల గిరి, కట్టుబడి వీరన్న, నారా యణ స్వామి యాదవ్, చిల కం సూర్యనారా యణరెడ్డి, రాప్తాటి రాము, సుదర్శన్ రెడ్డి, లింగుట్ల రామాంజి, మల్కాపురం సూర్య నారాయణ రెడ్డి, అమరా పూతలయ్య, సాహెబ్బి, సుజా తమ్మ, అరుణ, అరుసుల పద్మావతి , గోపాలకృష్ణ, పూజారి మల్లికార్జున, మల్లాకాలువ రాముడు, చౌదరి, ఒలేటి మురళి, మలకాపు రంచల్లా హరి, బాల, బాబయ్య, సూరి, ఈశ్వరరెడ్డి, గంధమనేని నారాయ ణస్వామి, పోతుకుంట మధు, రామకృష్ణ, ముల్లాషెక్షావలి, బోయ హరి,శ్రీని వాసులు, అనిల్, లింగుట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గోనుగుంట్ల సూర్యనారాయణ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న అభిమానులు,

# విభాగాలను సందర్శించి విద్యార్థులతో కలిసి తరగతుల్లో కూర్చొని పాఠాలు విన్న ఉపకులపతి

అనంతపురం, జులై 07 ప్రభాతవార్త బ్యూరో

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎన్.వి.ఆర్. జ్యోతికుమార్ విశ్వవిద్యాలయంలోని కామర్స్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, బి.ఎడ్. విభాగాలను సందర్శించి అక్కడ జరుగుతున్న బోధనా కార్య క్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో విద్యార్థులతో కలిసి కూర్చొని అధ్యాపకులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా విన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో తరగతి గదిలోనే ముఖాముఖి సంభాషిస్తూ, మారు తున్న కాలానికి అనుగుణంగా విద్యా బోధన-అభ్యాస విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరాన్ని వివరించారు. వేగంగా మారు తున్న సామాజిక, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే విశ్వవిద్యాలయాల ప్రధాన బాధ్యత అని ఉపకులపతి పేర్కొన్నారు. మూస పద్ధతుల్లో పాఠాలు చెప్పడానికే పరిమితం కాకుండా, ప్రపంచంలోని వాస్తవ పరిస్థితులను విశ్లేషించే, సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారాలను అన్వేషి ంచే సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించే విధంగా బోధన సాగాలని సూచించారు.

విద్య కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికే కాకుండా, రేపటి ప్రపంచాన్ని ధైర్యంగా ఎదుర్కొనేలా, ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించుకునేలా విద్యార్థులను సిద్ధం చేయాలని ఆయన అన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో అధ్యాపకుడు కేవలం బోధకుడిగా కాకుండా, కొంత ఎక్కువ అనుభవం కలిగిన సహ విద్యార్థిగా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయగలగాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల్లో (విజ్ఞానం), (నైపుణ్యాలు), (వైఖరి) అనే మూడు అంశాల సమగ్ర వికాసంతో పాటు వాటి మధ్య సమతుల్యతను సాధించేలా విద్యా వ్యవస్థ రూపుదిద్దుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులను ఉత్తేజపరచడం, అధ్యాపకులను ప్రోత్సహించడం ద్వారా విశ్వవిద్యాలయంలో నాణ్యమైన, విద్యార్థి కేంద్రిత విద్యా వాతావరణాన్ని నెలకొల్పడమే వైస్ ఛాన్సలర్‌గా తన ప్రధాన ఉద్దేశమని ఆచార్య ఎన్.వి.ఆర్. జ్యోతికుమార్ తెలిపారు.





విద్యార్థులతో కలిసి పాఠాలు వింటున్న ఉపకులపతి

# ప్రతి యూనిట్‌లోను పార్టీ సమావేశాలు నిర్వహించాలి

## - యూనిట్ ఇన్ ఛార్జ్ లకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం - ఎస్ఐఆర్ విషయంలో మరింత చురుగ్గా పనిచేయాలని సూచన - అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి, తీర్మానాలు చేయాలన్న ఎమ్మెల్యే సునీత

రాప్తాడు, జులై 7 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని 6మండలాల్లోని 59మంది యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి రేపు బుధవారం యూనిట్ ఇన్‌ఛార్జ్‌ల సమావేశం నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయని.. ఆ మేరకు నియోజకవర్గ పరిధిలోని 59యూనిట్లలోనూ సమావేశాలు జరగాలన్నారు. పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలను కలుపు కొని సమావేశాలు నిర్వహించి.. మీ పోలింగ్ బూత్, గ్రామ, యూనిట్ స్థాయిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి, సమస్యలు ఏమైనా ఉన్నాయా? వంటి వాటి మీద చర్చించాలన్నారు. అలాగే పనులు చేపట్టాల్సిన అంశాలపై తీర్మానాలు చేసి మై టిడిపి యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు మరింత చురుగ్గా పనిచేయాలని సూచిం చారు. బీఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫామ్‌లు బిఎల్ఓలకు అంద జేసేలా చూడాలన్నారు. కొన్నిచోట్ల అవగాహన లేక ప్రజలు వీటికి దూరంగా ఉంటు న్నారని.. అయితే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మన పార్టీపై ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. మరోసారి బిఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు. క్లస్టర్, మం డల ఇన్ ఛార్జ్‌లు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిం చాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.



ఎమ్మెల్యే పరిటాల సునీత

# సాహస విన్యాసాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన లక్కీ - విక్కీ

## - లక్కీ, విక్కీలను అభినందించిన సినీనటుడు భానుచందర్

తాడిపత్రిఅర్బన్, జూలై 7 ప్రభాతవార్త

100 కార్లు - 100 బైక్స్ సాహస విన్యాసాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన లక్కీ - విక్కీలను సినీ నటుడు భానుచందర్ అభినందించారు. అనంతపురం జిల్లాకు చెందిన యువ సాహసవీరులు లక్కీ సాయినరసింహారెడ్డి, విక్కీ గౌతమ్‌కుమార్‌రెడ్డిలు ఇటీవల విజయవంతంగా నిర్వహించిన 100 కార్లపై, 100 బైక్‌లపై చేసిన సాహస విన్యాసాలతో దేశవ్యాప్తంగా విశేష ప్రశంసలు అందుకున్న నేపథ్యంలో ప్రముఖ సినీ నటుడు భానుచందర్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భానుచందర్ లక్కీ, విక్కీల అసాధారణ ధైర్యసాహసాలను అభినందిస్తూ, చిన్న వయసులోనే ఇలాంటి అరుదైన ఘనత సాధించడం ఎంతో గొప్ప విషయమని ప్రశంసించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే, పిల్లల ప్రతిభను గుర్తించి వారికి నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. వారి సహకారం, అంకితభావం వల్లే ఈ స్థాయి విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ విజయాల వెనుక ఉన్న కోచ్, తైక్వాండో జాతీయ రిఫరీ మరియు క్రీడా శిక్షకుడు ఎం.సాయిబాబా (సాయి) శిక్షణ, మార్గదర్శ కత్వా న్ని భాను చందర్ కొనియా డా రు. యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా ఇలాంటి ప్రతి భావంతులను తీర్చిదిద్దుతు న్నందుకు ఆయనను అభినందించారు. ఈ సం దర్భంగా లక్కీ, విక్కీలు తమకు లభించిన ప్రపంచ రికార్డు సర్టిఫికెట్లను భానుచందర్‌కు చూపించగా ఆయ న వారిని ఆశీర్వదించి భవిష్య త్తులో మరిన్ని జాతీయ, అంతర్జా తీయ స్థాయి విజ యాలు సాధిం చాలని ఆకాంక్షించారు.



ప్రపంచ రికార్డు సర్టిఫికెట్లను చూపుతున్న దృశ్యం

# స్టైఫండ్ కోసం ఎదురుచూపు...!

## గత ఏడాదిన్నర క్రితం డీఎస్సీ శిక్షణ పొందిన 93 మంది అభ్యర్థులు శిక్షణ ముగిసి పలువురు ఉద్యోగంలో కూడా చేరిక అయినా కూడా ఇప్పటికీ రాని స్టైఫండ్ ఇది బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ పొందిన అభ్యర్థుల పరిస్థితి

అనంతపురం న్యూటౌన్, జూలై 7 ప్రభాతవార్త

శిక్షణ ముగిసిన వెంటనే అభ్యర్థులకు స్టైఫండ్ చెల్లించాల్సిన అధికారులు ఏడాదిన్నరగా చెల్లించలేదు. శిక్షణ పొందిన వారిలో పలువురు ఉద్యోగంలో కూడా చేరారు. నేటికీ స్టైఫండ్ చెల్లించకపోవడంతో అభ్యర్థులు స్టడీ సర్కిల్ చుట్టూ తిరుగుతున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం గమనార్హం. జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్లో 2024 నవంబర్ 16 నుండి 2025 జనవరి వరకు మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ ఇచ్చారు. ఇందుకు 93 మంది అభ్యర్థులు హాజరయ్యారు. శిక్షణ కాలంలో నెలకు రూ.1500 చొప్పున స్టైఫండ్ రెండు నెలలకు రూ.3000 , స్టడీ మెటీరియల్ కు రూ.1000 లు. మొత్తం ఒక అభ్యర్థికి రూ.4 వేలు చొప్పున రూ.3.50 లక్షలు చెల్లించాలి. శిక్షణ ముగిసిన వెంటనే అభ్యర్థుల బ్యాంకు ఖాతాలో స్టైఫండ్ జమ చేయాల్సిన బాధ్యత స్టడీ సర్కిల్ ఉన్నతాధికారులదే. శిక్షణ ముగిసింది, ఆ తర్వాత అభ్యర్థులు మెగా డీఎస్సీకి సన్నద్ధం అయ్యే పనిలో బిజీ అయ్యారు. స్టైఫండ్ వస్తుందని ఆశతో ఎదురుచూస్తూ వచ్చారు. మెగా డీఎస్సీ పరీక్షలు ముగిశాయి. అందులో బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ పొందిన పలువురు అభ్యర్థులు ఉద్యోగానికి ఎంపికయ్యారు. అయినా కూడా స్టైఫండ్ చెల్లించలేదు. ఇప్పటికీ ఉద్యోగాలు రాక, వివిధ పోటీ పరీక్షలకు ప్రయత్నాలు చేస్తున్న అభ్యర్థులు స్టైఫండ్ కోసం స్టడీ సర్కిల్ చుట్టూ తిరుగుతున్నారు. అలా ఇప్పటికీ ఏడాదిన్నర అవుతుంది. ఈ విషయం జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ నేటికీ చెల్లించకపోవడంతో అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ఈ స్టడీ సర్కిల్లో ఎంతోమంది అభ్యర్థులు ఉచిత శిక్షణ పొంది వివిధ ఉద్యోగాలు పొందారు. అలా ఎంతోమంది ఉద్యోగం పొందడానికి అండగా నిలబడిన బీసీ స్టడీ సర్కిల్ కు డీఎస్సీ శిక్షణ పొందిన అభ్యర్థులకు ఏడాదిన్నరగా స్టైఫండ్ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ఏర్ప డింది. ఈ పరిస్థితి ఒక్క అనం తపురం జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనూ అన్ని జిల్లాల్లోని అభ్యర్థులది ఇదే పరిస్థితి. తాజాగా గ్రూప్2 ఉచిత శిక్షణకు పత్రిక ప్రకటన జారీ చేశారు. ఈ గ్రూప్ 2 ఉచిత శిక్షణకు వస్తే స్టైఫండ్ వెంటనే చెల్లించరు అందుకోసం ఏళ్ల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి వస్తాదని తాజాగా ఉచిత గ్రూప్ 2 శిక్షణకు దరఖాస్తు చేయడానికి వస్తున్న అభ్యర్థులు చర్చించుకుంటున్నారు. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ పొందిన అభ్యర్థులకు వెంటనే స్టైఫండ్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు కోరుతు న్నారు. అయితే దీనిపై ఉన్నతా ధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.వాస్తవమే: బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కుష్బూ కొఠారి 2024 నవంబర్ 16 నుండి 2025 జనవరి వరకు మెగా డీఎస్సీ కి బీసీ స్టడీ సర్కిల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందుకు 93 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఒక్కొక్క అభ్యర్థికి స్టైఫండ్ రూ.4 వేలు చొప్పున రూ.3.50 లక్షలు చెల్లించాల్సిన మాట వాస్తవమే. మొదట బిల్లు పంపిస్తే వెనక్కి వచ్చాయి. మళ్లీ రెండోసారి బిల్లులు పంపించడం జరిగింది. త్వరలోనే అభ్యర్థులందరికీ వారి ఖాతాల్లో స్టైఫండ్ జమ చేస్తాం.





# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం..ఫలించిన మాదిగల ఆశయం..!

తాడిపత్రి, జులై 7, ప్రభాతవార్తః

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావంతోనే మాదిగల ఆశయం ఫలించిందని, మాదిగల హక్కుల సాధన కోసం ఈ ఉద్యమ పార్టీని ఏర్పాటు చేసిన పద్మశ్రీ మందక్రిష్ణ మాదిగ జన్మదినం, పార్టీ ఆవిర్భావం ఒకేరోజు కలిసి రావడం మాదిగలకు ఎంతో సంతోషదాయకమని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. మందక్రిష్ణమాదిగ జన్మదినం, పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మార్పీ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంగళవారం సంబరాలు చేసుకున్నారు. యాడికిలోని చెన్నకేశవ స్వామి ఆలయం ముంగిట మందక్రిష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేకును కత్తిరించి పంపిణీ చేశారు. తాడిపత్రి రూరల్, పట్టణాల్లో కూడా కేకులు కోసి హర్షాతి రేకాలు వ్యక్తం చేశారు. మాదిగల ఆత్మగౌరవం కాపాడటానికి ఉద్భవించిన ఎమ్మార్పీఎస్ పార్టీని, ఆ పార్టీ ఆశయ సాధనకు నిత్యం శ్రమించిన మంద క్రిష్ణ మాదిగలను రాష్ట్ర వ్యాప్త మాదిగలు ఎన్నటికీ విస్మరించరని ఆ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజార త్నం, నరసింహులు, సూరి, గాంధీ, శ్రీరాములు, కుళ్లాయప్ప, రామాం జినేయులు, చిన్నరాముడు, బాలు, శ్రీనివాసులు, చిరంజీవి, బాబయ్య, గంగరాజు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



యాడికిలో ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



తాడిపత్రి రూరల్‌లో ఆవిర్భావ వేడుకలు



తాడిపత్రి పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఉత్సాహం

# కల్లూరులో ఎస్ఐఆర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

గార్లదిన్నె, జులై 7,ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రం, కల్లూరు గ్రామాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఎస్ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజ న్) ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 60 శాతం ప్రక్రియ పూర్త యిందని, మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాలను రెండు, మూడు రోజుల్లోగా పూర్తి చేసి బీఎల్‌వోలకు అందించాలని సూచించారు. ఫారాలతో పాటు పత్రాలు తప్పనిసరి కాదని, కనీసం ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు, ఓటర్లతో మాట్లాడి పురోగ తిని తెలుసుకుని, నిర్ణీత గడువులోపు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.



ఎస్ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజ న్) ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న కలెక్టర్

# సర్ ఎన్యుమరేషన్ ఫారం బిఎల్ఒకు అందచేసిన ఎమ్మెల్యే జె.సి



ఎన్యుమరేషన్ ఫారం బిఎల్ఒకు అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిఅర్బన్, జూలై 7 ప్రభాతవార్త

సర్ ప్రక్రియలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఎన్యుమరేషన్ ఫారంలో వివరాలు నింపి బిఎల్ఒకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరూ తమ బిఎల్ఒ, బిఎల్ఏ ద్వారా ఎన్యుమరేషన్ ఫారంను నింపి సర్ ప్రక్రియను పూర్తిచేసుకోవాలని ఆయన సూచించారు.

# పెద్దపేట..నిర్లక్ష్యానికి పెద్దపీట..!

## ః తరచూ తాగునీరు, వీధిదీపాల సమస్యలతో సతమతం

యాడికి,(తాడిపత్రి), జులై 7, ప్రభాతవార్త ః

యాడికి మేజర్ పంచాయతీ పరిధిలోని పెద్దపేటలో తరచూ తాగునీటి సమస్యలు, వీధి దీపాల సమస్యలు, వర్షపునీటి సమస్యలు వేదిస్తున్నాయి. వర్షం వస్తేచాలు ఎస్సీ కాలనీ సమీపంలోని వేగనిరోధకం వద్ద వర్షపునీరు ముందుకు కదలలేని దుస్థితి నెలకొంటోంది. వీధి దీపాల సమస్యలతో తరచూ కాలనీల్లో చీకట్లు ముసురుకుంటున్నాయి. ఏ వీధి చూసినా వర్షపునీరు మురుగునీరుగా మారు తున్న పరిస్థితులే కనిపిస్తునా న్నయి. ఇటీవల తాగునీటి సమస్య పరిష్కారం కోసమని తవ్వివదిలేసిన గొయ్యితో స్థానికులు సతమ తమవుతున్నారు. పొంచి ఉన్న ప్రమాదంలా నోరు తెరుచుకున్న గొయ్యి రహదారి పక్కనే ఉండ టంతో వాహనచోదకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తోంది. తాగునీరు పైపులకు వదిలిన ప్రతి సారీ నీరంతా రోడ్డు పక్కన పారుతూ ఓ మురికి కూపంలా మారుతోంది. విలువైన తాగునీరు నిర్లక్ష్యపు ఏరులై పారుతోంది. రహదారిపై కూడా ఈ నిర్లక్ష్యం పరుచు కుం టోంది. ఎస్సీ కాలనీ పొడవునా రహదారి పక్కన ఈ నీరు చేరుతుం డటంతో మురుగునీటిని తలపి స్తోంది. గ్రామంలో పాడి పెంపకం ఎక్కువగా ఉండటం, మురుగునీటి ప్రదేశాలు ఎక్కువగా విస్తరిం చడంతో దోమల బెడదతో జనం గగ్గోలు పెడుతున్నారు. మండల స్థాయి అధికారులు రాకపోకలు సాగించే దారిలోనే ఈ నిర్లక్ష్యం తిష్టవేసినా, వారు నిత్యం ఈ దుస్థితిని చూస్తూ వెళుతున్నా పట్టించుకునే నాథుడే లేరు. అసలే తాగునీటి కోసం జనం ఇబ్బందులు పడుతుంటే ఈ స్థాయిలో నీరు వృథా అవుతున్నా పట్టించుకోకపోవడం పంచాయతీ అధికా రుల తీరుకు అద్దం పడుతోంది. నిర్లక్ష్యపు నీడలో పల్లెపాలన పడకేసి ఒదనడానికి మా గ్రామమే నిదర్శనమని స్థానికులు వాపోతున్నారు. మండల స్థాయి అధికారులు ఇప్పటికైనా ఈ పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



నోరు తెరుచుకున్న ప్రమాదం



రోడ్డుపక్కనే మురికికూపంలా మారిన వృథానీరు



రహదారిపై ప్రవహిస్తున్న నిర్లక్ష్యం